

# బోనమెత్తిన శివశక్తి దండు సారయ్య

**ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:** నిత్యం ప్రజా సేవలో ఉంటూ వారికి కష్టం వస్తే నేనున్నానని అండగా ఉండే పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక) ఆదివారం సికింద్రాబాద్ మహంకాళి అమ్మ వారికి తొలి భోనం సమర్పించారు. ప్రతి ఏటా మొదటి సారి శివశక్తి దండు సారయ్య (సారిక) బోనమెత్తడం జరుగుతుంది. ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారిని మొక్కుకున్నట్లు శివశక్తి దండు సారయ్య (సారిక) తెలిపారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 14 | జులై | 2025 ◆ పేజీలు : 5


- ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న భద్రాద్రి గోదావరి జలాలు
- సాగునీరు లేక ఎండుతున్న ఖమ్మం జిల్లా పంట పొలాలు
- ఆ జిల్లాకు రావాల్సిన సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- దీంతో ఆఘమేఘాలపై స్పందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి
- భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు నుంచి మొదటి ఫలాలు తీసుకునేందుకు మంత్రి ఆదేశం
- దీనికి వత్తాసు పలికిన రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి
- జిల్లా కలెక్టర్ సైతం సానుకూల స్పందన, నీటి విడుదలకు ఆదేశం
- మరి భద్రాద్రి రైతుల పరిస్థితి ఏంటి ..?
- ఇక్కడ పొలాలు ఎండటం లేదా .. ?
- ఖమ్మంలో స్థిరికరణకు వందల కోట్లు విడుదల అవుతున్నయి..
- భద్రాద్రి లో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కు మాత్రం కోర్రిలు ఎందుకు..?

▪ ఖమ్మానికి తరలిపోతున్న భద్రాద్రి గోదావరి నీళ్లు..



## భద్రాద్రి రైతులపై... తుమ్మల...


# సవతి తల్లి ప్రేమ

2 లో..

భద్రాద్రి జిల్లా తలపునే 80 కి. మీ వరకు ప్రవహిస్తున్న గోదావరి, ఈ గడ్డ పైనే 20 వేల కోట్లతో భారి ప్రాజెక్ట్ , ఇక భూభాగం గుండా సుమారు 104 కి . మీ మేర కేనల్స్ ద్వారా నీటి ప్రయాణం, ఈ ప్రాజెక్ట్ కోసం వేల ఎకరాలు కోల్పోయిన రైతాంగం .. అయిన జిల్లలో ఒక్క ఎకరాకు కూడా సాగునిరందని వైనం. కొందరు రాష్ట్ర మంత్రుల పట్టింపు లేని తిరు తో భద్రాద్రి జిల్లా అన్నదాతలు ఇంతటి దినమైన పరిస్థితిని ఎదుర్కుంటున్నరు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లా ముసుగులో భద్రాద్రి హక్కులను ఖమ్మం నేతలు కాలరాస్తున్న ఆరోపణలు సైతం బలంగా వేల్లువేతుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తన తంత్రాలతో ఇక్కడి రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఎండగడుతున్నారని రైతులు వాపోతున్నారు.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## 3 రోజుల మెగా ఆధార్ క్యాంపు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో జులై 14 నుంచి 16 వరకు 3రోజుల పాటు మెగా ఆధార్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఆధార్ కార్డులలో

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్లకు...

# ఇసుక కష్టాలు



2 లో..

- ఉచిత ఇసుక సరఫరా ఎప్పుడు..?
- ఒక ఇసుక ట్రాక్టర్ ధర 6500..లా..?



## 3 రోజుల మెగా ఆధార్ క్యాంపు

(మొదటి పేజీ తరువాయి... )

పేర్లలో తప్పులు, పుట్టిన తేది, చిరునామా, లింగం, ఫోటో, మొబైల్ నంబర్, ఐరిస్, ఫింగర్ ప్రింట్ వంటి బయోమెట్రిక్ వివరాలలో సవరణలు చేయించుకోవచ్చన్నారు. అలాగే ఇప్పటివరకు ఆధార్ నమోదు చేయించుకోని పిల్లలు, వృద్ధులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఆధార్ సవరణలు చేయించుకోవాలనుకునే వారు సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి క్యూలైన్, కౌంటర్లు, సహాయక బృందాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకోని తమ ఆధార్ సమాచారం సరిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీ బాలాజీ ఆలయంలోఘనంగా సుదర్శన హోమం



**అన్నపురెడ్డిపల్లి, జూలై 13, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం శ్రావణ నక్షత్రము సందర్భంగా భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పుణ్యకార్యక్రమంలో ఆలయ పురోహితులు ధార్మిక విధానాల మేరకు హోమం నిర్వహించారు. శ్రావణ నక్షత్రము ప్రతి నెలలో ఒకసారి వస్తుండటంతో, స్వామివారి జన్మనక్షత్రంగా భావించే ఈ సందర్భంగా ప్రతినెలా ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. హోమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు హోమ దర్శనం కలగడంతో భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. అంతటితో ముగించకుండా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణమంతా ధూపధూపాల వాసనలతో, వేదఘోషలతో పవిత్రత చిమ్మింది. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుణ్యఫలాన్ని పొందారు.

## సంజీవ్ నాయక్ ను కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్యా సంజీవ్ ను కోదాడలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి బిఆర్ఎస్ శ్రేణులు చర్చించారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని సంజీవ్ నాయక్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నభి, లలిత్ కుమార్ పాసి, చీమల సత్య నారాయణ, నారపాక వసంత్, సన రాజేష్, ఇమ్రాన్, ఉపేందర్, సుందర గిరిజన శ్రీను, రఫీ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రైతులపై.. తుమ్మల సవతి తల్లి ప్రేమ



▪ ఖమ్మానికి నీటిని తరలించేందుకు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల..

**భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ప్రతినిధి , జూలై 13 , ప్రజాజ్యోతి :** భద్రాద్రి జిల్లా తలపునే 80 కి. మీ వరకు ప్రవహిస్తున్న గోదావరి, ఈ గడ్డ పైనే 20 వేల కోట్లతో భారి ప్రాజెక్ట్ , ఇక భూభాగం గుండా సుమారు 104 కి . మీ మేర కేనల్స్ ద్వారా నీటి ప్రయాణం, ఈ ప్రాజెక్ట్ కోసం వేల ఎకరాలు కోల్పోయిన రైతాంగం .. అయిన జిల్లలో ఒక్క ఎకరాకు కూడా సాగునిరందని వైనం. కొందరు రాష్ట్ర మంత్రుల పట్టింపు లేని తిరు తో భద్రాద్రి జిల్లా అన్నదాతలు ఇంతటి దినమైన పరిస్థితిని ఎదుర్కుంటున్నరు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లా ముసుగులో భద్రాద్రి హక్కులను ఖమ్మం నేతలు కాలరాస్తున్నఆరోపణలు సైతం బలంగా వేల్లువేతుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తన తంత్రాలతో ఇక్కడి రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఎండగడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో భద్రాద్రి గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతున్నాయి. ఇప్పటికే కృష్ణ బేసిన్ లోని సాగర్ ఆయకట్టు ద్వారా సుమారు మూడున్నర లక్షల ఎకరా ఆయకట్టు ఉన్న ఖమ్మం జిల్లాకు ఈసారి వర్ష ప్రభావం ఎక్కువగా లేక పోవడంతో నీటి విడుదల కొంత ఆలస్యమైంది. అయితే దీన్ని ముందే గ్రహించిన తుమ్మల గోదావరి జలాలను ఖమ్మానికి అదనంగా ఉంటుందన ముందుచూపు ప్రణాళిక తోనే భద్రాద్రి జిల్లాలో ఉపయోగంలోకి రావాల్సిన సీతారామ ప్రాజెక్ట్ జలాలను ఖమ్మానికి తరలించుకున్నారు. ఈ పనులు శరవేగంగా జరుపుకొని.. భద్రాద్రి రైతాంగాన్ని ఎండగట్టటం, ఖమ్మానికి అధికంగా సాగునీరి ఇవ్వడం అన్నతన చిరకాల కాంక్ష నెరవేర్చుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు . అయితే ఇప్పటికే ఖమ్మానికి సుమారు మూడున్నర లక్షల ఎకరాలకు సాగర్ ఆయకట్టు నీటి లభ్యత ఉండగా గోదావరి జలాలను కూడా అంటే మళ్లించుకోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. భద్రాద్రి జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాలకు గోదావరి జలాలను ఉపయోగించుకునేలా మొదటిగా 2016 లో సీతారామ ప్రణాళిక చేశారు. జిల్లాను సస్యశ్యామలం చేసే విధంగా సుమారు 20 టీఎంసీల బ్యాలెన్స్ రిజర్వాయర్ ను ఇల్లందు రోల్లపాడు వద్ద నిర్మించి ఆ నీటిని ఏ కాలంలోనైనా వాడుకునేటట్టు ప్రతిపాదన చేశారు. దీన్ని ఓర్వలేని తుమ్మల ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేసి ఆ నీటిని ఖమ్మానికి తరలించుకుపోయారు అన్న అభియోగం ఉంది . ఈ ప్రణాళికలోని అంశాలు, భద్రాద్రి రైతాంగానికి జరిగే నష్టం గురించి తుమ్మలకు ముందే తెలిసిన ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతూ ఉమ్మడి జిల్లా అనే ముసుగులో భద్రాద్రి ప్రజలను మోసం చేశారని విశ్లేషకులు వాదిస్తున్నారు . గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అనుసంధానం చేయడమే తన ప్రధాన కర్తవ్యం గా భావించి పనులు కూడా ఆ దిశగానే ముమ్మరం చేయించారు. తన రాజకీయ అనుభవాన్ని రంగరించి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి, మెప్పించి వాళ్ల సాక్షిగా భద్రాద్రి రైతులను నిండా ముంచారని కొందరు అభిప్రాయ పడుతున్నారు . ఈ మొత్తం నిర్మాణంలో కేవలం డిస్ట్రిబ్యూటరీ కెనల్ ద్వారానే కొద్దో, గొప్ప భద్రాద్రి రైతులకు నీరందే అవకాశం ఉంది. అయితే దానిని కూడా బడ్జెట్ లోటు అంటూ ఆ పనులు పూర్తిగా పక్కన పడ్డాయి. దీంతో కేవలం ఖమ్మానికి గోదావరి నీటిని తరలించడానికే సీతారామ ప్రాజెక్టు అన్న చందంగా ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ స్వరూపం మారిపోయింది. ఖమ్మంలో ఇంత నీటి లభ్యత ఉన్న తిరిగి ఆయకట్టు స్థిరీకరణలకు వందల కోట్ల రూపాయలు విడుదలవుతున్నాయి, కానీ భద్రాద్రిలో కేవలం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కు మాత్రం నిధులు అందడం లేదు.

### నేత్రానందంతో సరి పెట్టుకున్నా భద్రాద్రి రైతులు ..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి అన్నదాతలను ఎండగడుతూ ఖమ్మం రైతులకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం భద్రాద్రి జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి ఖమ్మం సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి అక్కడి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు. ఇదే పరిస్థితి భద్రాద్రి జిల్లా లోను ఉంది మరి ఇక్కడి రైతుల పొలాలు కూడా ఎండిపోతున్నాయి, దీనిపైన ఆయనకు ఎలాంటి పట్టింపు లేదు . సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఖమ్మంలోని నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక ఖమ్మంలోని వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని, తమకు దశాబ్దాలుగా వస్తున్న నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, భద్రాద్రి జిల్లా లోని సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. అందుకు ఇరిగేషన్ మంత్రి సరే అన్నారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం రైతంగ అవసరాలు దృష్ట్యా అక్కడి రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే తమ హక్కుగా వాడుకోవసిన భద్రాద్రి అన్నదాతలు మాత్రం కళ్ళముందే నీళ్లు తరలిపోతున్న నేత్రానందంతో సరిపెట్టుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు... ఇసుక కష్టాలు



**టేకులపల్లి, జూలై 13, ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆర్భాటంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా లబ్ధిదారుల పూర్తి చేసి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టడం జరిగింది. లబ్ధిదారులు సొంత స్థలాల్లో ఇండ్లను కట్టుకునేందుకు ముగ్గులు పోసి అందుకు కావలసిన సామాగ్రిని సేకరించుకోవడం జరిగింది. స్టీలు, సిమెంట్, ఇతర సామాగ్రి సేకరించుకుంటున్నారని సమాచారం. ఇసుక సేకరణకై మండల లబ్ధిదారులకు పలు ఇబ్బందులు వచ్చి పడ్డాయి. టేకులపల్లి మండల చుట్టూ కిన్నెరసాని, ముర్రేడు వాగుల పరివాహక ప్రాంతం కావడంతో ఇసుక వనరుకు కొదువ ఉండదు. ఇప్పుడు ఇసుకకు కొరత ఏర్పడి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఇసుక రవాణకు మాత్రం అనుమతులు రాత ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. దీంతో లబ్ధిదారు చేసేది ఏమీ లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అధికారికంగా ఇసుక తోలుకునే విధంగా ఉచిత కూపన్లు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునే విధంగా జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సహకరించాలని కోరారు. మండలంలోనీ 36 గ్రామ పంచాయతి 843 మందినీ ఎంపీడీవో సబ్మిట్ చేయగా దానిలో జిల్లా కలెక్టర్ 836 మందినీ అర్హులుగా గుర్తించి, వారికి ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం వారి సొంత సలాల్లో ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోయించుకుని నిర్మాణానికే అవసరమయ్యే స్టీలు, సిమెంటు, ఇతర సామాగ్రి మార్చుకున్నారని సమాచారం. అందులో భాగంగా ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే ఇసుక భారమైపోయిందని లబ్ధిదారులు మొరపెట్టుకుంటు న్నారు. గిరిజన ప్రాంతం, అడవి ప్రాంతం వాగులు వంకలు నుంచి ఇసుక ముర్రేడు, కిన్నెరసాని పెద్ద ఎత్తున వాగులలో లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉండి అతి తక్కువ రేట్లకు ట్రాక్టర్లు ఇసుక రవాణా చేసేవారు. ఇసుక రవాణాను అధికారులు అడ్డుకట్ట వేయడం వల్ల ఇసుక అధిక రేటు అమాంతంగా పెరగడంతో మధ్యతరగతి, నిరుపేదలకు ఇసుక భారమైపోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు చొరవ చూపి ఇసుకతో పాటు స్టీలు, సిమెంటు ఇతర సామాగ్రిని తక్కువ రేట్లకు లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరుతున్నారు. ఇసుక ఒక ట్రక్కు 6,500 తీసుకుంటున్న ట్రాక్టర్లు, ఇందిరమ్మ రాజ్యంలో ఇసుక కష్టాల, ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి లబ్ధిదారునకు సకాలంలో కూపన్లు అందించి వారి ఇంటి నిర్మాణాన్ని పూర్తి అయ్యేలా సహకరించాలని ఉన్నతాధికారులను లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# నియోజకవర్గం సస్యశ్యామలం

- ప్రజల కలలు సాకారమవుతున్నాయి
- సీతారామతో లక్ష ముప్పై వేల ఎకరాలకు సాగునీరు
- అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ములకలపల్లి, జూలై 13, ప్రజాజ్యోతి:**సీతారామ కెనాల్ ద్వారా వచ్చే జూన్ 26 నాటికి నియోజకవర్గంలో ని సుమారు లక్షా ముప్పై వేల ఎకరాలకు సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని వి కె రామవరం వద్ద గల సీతారామ ప్రాజెక్టు ప్యాకేజ్ 2 పంపుహౌస్ మోటార్ల ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేసిన అనంతరం డిశ్చార్జి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా వచ్చే జూన్ నాటికి నియోజకవర్గంలో ని సుమారు లక్షా ముప్పై తొమ్మిది ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ములకలపల్లి మండలంలోని తొమ్మిది చెరువులకు నీటిని విడుదల చేసి1677 ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జూన్ నాటికి పనులు పూర్తి చేసి ములకలపల్లి మండలంలోని సుమారు 15 812 ఎకరాలు, చంద్రుగొండ మండలంలో 16684 ఎకరాలు, అన్నపురెడ్డి పల్లి 12531 ఎకరాలు, దమ్మపేట 46376 ఎకరాలు అశ్వారావుపేట 39 వేల ఎకరాలు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టును మినీ ట్యాంక్ బండ్ గా సుందరికరణ చేసి పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ సురేష్, డీ ఈ మోతిలలు, రాంబాబు, ఏ ఈ గఫూర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, నాయకులు బత్తుల అంజి, శనగపాటి రవి, గాడి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కారం సుదీర్, గుంపుల రవితేజ, మంగపతి, అనుమల సత్యనారాయణ, బాల అప్పారావు, కుంజా రవి, పత్తిలాల్, కొండ్రు భాస్కర్, వెలకం వెంకటేష్, అజీజ్, కౌలురి ప్రసాద్, సుమిత్, సురభి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులపై.. బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి

- దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**కొత్తగూడెం, జూలై 13, ప్రజాజ్యోతి :** హైద్రాబాద్ నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. బీజేవైఎం దుండగులు దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులు తో నిరసన తలిపారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ.. బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని, తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు నవీన్, ప్రవీణ్, సంతోష్, అవినాష్, వెంకటేష్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీన రాయల చంద్రశేఖర్ స్థూపం ఆవిష్కరణ

- అమరవీరుల ఆశయ సాధన కోసం పని చేద్దాం.



**టేకులపల్లి,జూలై13,ప్రజాజ్యోతి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) టేకులపల్లి మండల కమిటీ కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జులై 16వ తేదీన ఇల్లందులో స్తూప ఆవిష్కరణ వాల్ పోస్టర్లను టేకులపల్లిలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని కామ్రేడ్ రాయల చంద్రశేఖర్, విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రజాపంతా పార్టీ లో పని చేస్తూ అంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ నాయకులుగా ఎధిగారిని వారి త్యాగం మరువలేనిదని వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని వారు అన్నారు. జులై 16వ తేదీన ఇల్లందులో స్తూప ఆవిష్కరణ కు విప్లవ అభిమానులు, కార్యకర్తలు, కష్ట జీవులు ఇతర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆవిష్కరణ సభ ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కమిటీ నాయకులు జరుపుల. సుందర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు బి. పంతులు ,బి. జగియ ,ఏనుటి నాగయ్య, జి .మదార్ ,బి. లింగ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ కొత్తగూడెం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కొత్తగూడెం, జూలై 13, ప్రజాజ్యోతి ;** రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో 40 వ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవము స్థానిక ఐఎంఏ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. 40 వ నూతన అధ్యక్షుడిగా జక్కుల రవికుమార్ ప్రమాణస్వీకారం చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్ రెడ్డి, కొత్తూరు సంజీవరావు పాల్గొని రోటరీ కబ్ నూతన అధ్యక్షులు, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథి కొత్తూరు సంజీవరావు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సేవలు అభినందనయం అని కొనియాడారు. అసిస్టెంట్ గవర్నర్ పి. శ్రీమహాలక్ష్మి కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి క్లబ్ లోకి ఆహ్వానించినారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి మాట్లాడుతూ కొత్తగూడెం రోటరీ క్లబ్ అగ్రస్థాల్లో ఉందని రోటరీ లింబ్ సెంటర్ ద్వారా కృత్రిమ పాదాలు అందించడము ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారని అదేవిధంగా రాబోయే కాలంలో కొత్త ప్రాజెక్టులను తీసుకొని వచ్చి ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన సెక్రటరీ శ్రీరామనేని చలపతిరావు , పిడిజి అబ్రహం, క్లబ్




ట్రైనర్ ఆనంద్ కుమార్ అడ్వైజర్ అంకం పాపయ్య , సిరిమల్ల సత్యనారాయణ, డాక్టర్ ప్రసన్నకుమార్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, దుర్గారాణి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 14 నెంబర్ బస్తిలోని మొహాల్ల నెంబర్ 16 పాఠశాలలో 1982లో 7వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 43 ఏళ్ల తర్వాత స్నేహితులు ఒకే వేదికపై కలిసి సంతోషంగా గడిపారు. ముందుగా తమకు విద్య నేర్పిన గురువులు, తమతో పాటు చదువుకోని మృతి చెందిన తోటి స్నేహితులకు సంతాపం తెలిపారు.

## పోడు భూములు దక్కేంతవరకు పోరాటం ఆగదు




**బూర్గంపహాడ్, జూలై 13 (ప్రజా జ్యోతి ):** పోడు సాగుచేసుకునే గిరిజనులకు పోడు భూములు దక్కేంతవరకు పోరాటం ఆగదని ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెంలో జరిగిన పోడు రైతుల సదస్సులో ఆయన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. ఆదివాసీలు చేస్తున్న న్యాయపోరాటానికి ఆదివాసీ గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు అండగా ఉంటాయన్నారు. సాగు చేసుకుంటున్న భూములపై ఫారెస్టు అధికారుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు వచ్చిన హక్కులను ఫారెస్టు అధికారులు కాలరాస్తున్నారని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్టు అధికారుల బెదిరింపులు ఆపాలన్నారు. ఇప్పటికే ఈ విషయం ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకువెళ్లామని, ఫారెస్టు అధికారులు పోడు భూముల జోలికి రాకుండా ప్రభుత్వం చూడాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మిడియం పుల్లయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, సీతమ్మ, సుజాత, బంగారమ్మ, మడకం నాగమణి, సుజాత, తాటి భద్రమ్మ, తాటి జయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పాల్వంచ పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా.
- సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 13, ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణ సిపిఐ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్ నందు జరిగిన సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు , ఈ సభలో వివిధ సమస్యలుపై చర్చించి డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 81మందితో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్ లు తిరిగి ఎన్నిక అయ్యారు. వీరితో పాటు 21 మందితో కార్యవర్గం, 91 మందితో కౌన్సిల్ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతనంగా ఎన్నికైన కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేయడంతో పాటు కార్యకర్తలు సహకారంతో పార్టీ బలోపేతానికి అహర్నిశల శ్రమిస్తామన్నారు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు దరి చేరే విధంగా పనిచేస్తామన్నారు, ఈ సందర్భంగా తమను పదవులకు ఎంపిక చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఇతర పార్టీ నాయకులకు కార్యకర్తలకు వారిరువురూ కృతజ్ఞతలు తెలిపారు

## కోటిగోటి తలంబ్రాలకు పూజలు






**భద్రాచలం, జూలై 13,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం అందరికీ తెలిసిందే. 2026 శ్రీరామనవమి స్వామివారి కల్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ వడ్ల పూజ నిర్వహించి అంకురార్పణ చేశారు. ఈ వడ్లను శ్రీరామదాసు తిరుపతి, తిరుపతమ్మ దంపతులు స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో వలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తారు. ఈ కార్యక్రమాన్ని గత 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు రామదాసు తిరుపతి తెలిపారు. శ్రీరామదాసు భక్తమండలి చెల్పూర్ వారు గత 9 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపి స్వామివారి సన్నిధిలో పంటకు వినియోగించే విత్తనపు వడ్లకు ఆలయ పూజారులచే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టెంపుల్ ఇన్చార్జ్ సాయిబాబా, సీసీ శ్రీనివాసరెడ్డి, భక్త రామదాసు పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, రామభక్తులు ఉషారాణి, కొమ్మిడి రజితరెడ్డి, విజయ, టీచర్ రమ, అంజలి పాల్గొన్నారు.

# పాల్వంచలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ విస్తృత పర్యటన

- పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 13, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆదివారం విస్తృతంగా పర్యటించారు, ఈ సందర్భంగా ఈ సందర్భంగా మండలంలోని పాండు రంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ పెద్దమ్మ గుడి చైర్మన్ గంగిరెడ్డి సుందర్ రెడ్డి సోదరుడు గంగిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు ప్రమాదంలో శనివారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న రాఘవ వెంకటరెడ్డి నివాసానికి చేరుకొని వెంకట్ రెడ్డి మృతదేహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అదేవిధంగా పాత



సూరారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు శివ నాయనమ్మ నువ్వుల నాగరత్నం ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలియజేసి ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు . పాల్వంచ మండలం పుల్లయ్య గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నీరుడు రామారావు ఇటీవలే రోడ్డు ప్రమాదం లో మృతి చందగా రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు , అదేవిధంగా పాత పాల్వంచ నివాసి దండోరా బజార్ కు చెందిన మాజీ మున్సిపల్ కార్మికుడు కంచర్ల సాయిలు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చందగా వారి కుటుంబ సభ్యుల పరామర్శించి పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనారోగ్యంతో బాధపడుతున్న పాత పాల్వంచ నివాసి చర్ల ముత్తయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి పలు విషయాలపై చర్చించుకున్నారు, ఈ కార్యక్రమంలో వనమా రాఘవ వెంట పాల్వంచ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిష్ నాయుడు, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్, తెలంగాణ సురేష్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, మార్గం అంకయ్య, శ్రీశైలం, పాత సూరారం మాజీ సర్పంచ్ గుగులోతు రాంబాబు, జక్కుల వెంకటేశ్వర్లు, నీరుడు రామకృష్ణ, కాసుమల్ల ఉదయ భాస్కర్, నీరుడు కృష్ణ, శెట్టిపల్లి రాంబాబు, వీరన్న, పాండురంగాపురం చిన్నారెడ్డి, తంబళ్ల నాగ సత్యం, గంగపురి బ్రహ్మం, కంచర్ల వెంకన్న, వాసుమల్ల గౌతమ్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎస్పీ దంపతులు



**భద్రాచలం, జూలై 13,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహితా్రాజు దంపతులు కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. తొలువ వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించి వారికి శేషవస్త్రాలు అందజేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సీఐ నాగరాజు, ఎస్సైలు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

**భద్రాచలం, జూలై 13,ప్రజాజ్యోతి :** 4 భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.



## శాంతించిన గోదావరి

- -31.6 అడుగుల వద్ద గోదావరి ప్రవాహం
- -9 అడుగుల మేర తగ్గిన గోదావరి



**భద్రాచలం, జూలై 13,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి శాంతించింది. ఆదివారం ఉదయం 6 గంటలకు 36.6 అడుగుల మేర ప్రవహించిన గోదావరి సాయంత్రం 4 గంటలకు 31.6 అడుగులకు చేరుకుని శనివారం రాత్రి నుంచి ఈరోజు సాయంత్రం వరకు ఒక్కసారిగా 9అడుగుల మేర తగ్గింది. ఎగువన పేరూరు వద్ద వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో పాటు ఎగువన వర్షాలు కూడా లేకపోవడంతో భద్రాచలం వద్ద గోదావరి క్రమంగా తగ్గి నిలకడగా ప్రవహిస్తోంది. పర్ణశాల వద్ద నారచీరెల ప్రాంతం వద్ద వరద తగ్గుముఖం పట్టింది. అంతేకాకుండా భద్రాచలం వద్ద కూడా వరద నీటిప్రవాహం తగ్గడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి : పీవైఎల్

**భద్రాచలం, జూలై 13,ప్రజాజ్యోతి :** ఏజెన్సీ మండలాలైన భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో సీజనల్




వ్యాధులను అరికట్టాలని పీవైఎల్ (ప్రగతిశీల యువజన సంఘం) జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గోదావరి వరదల కారణంగా ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల నివారణకు గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు శానిటేషన్ పనులు ముమ్మరం చేయడంతో పాటు వైద్యశాఖ హెల్త్ క్యాంప్స్ నిర్వహించాలని, దోమలమందు పిచికారీ చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సదుపాయాలు కల్పించి ఎప్పటికప్పుడు 24 గంటలూ ప్రజలకు వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రయివేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ





**ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:** ఆషాడ మాస 3వ ఆదివారం బోనాలను పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 2వ వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆహ్వానం మేరకు చెరువు కట్ట శ్రీ కాళీమాత అమ్మవారికి బోనమెత్తి శివ సత్తులతో కలిసి మేళతాళాలు మంగళ



వాయిద్యాలతో, భక్తుల ఆనందోత్సవాల మధ్య అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, నెమలి ధనలక్ష్మీ, మహమ్మద్ జాఫర్ హుస్సేన్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, ఎంటెక్ మహేందర్, వాంగుడోత్ తార, ఖమ్మంపాటి రేణుక, కడగళ్ల, నారాయణమ్మ, పింకి లోద్, మదర్ బి, మౌనిక, చాంద్ పాషా, చిన్నారి, నెమలి నిఖిల్, వార రమేష్, గోపి, రఘువీర్ రెడ్డి, కొండూరు రవికాంత్, దుంపటి కృష్ణయ్య, బజారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులకై ఒక్కటవుదాం!



- **లంబాడీ సంఘాలు, నాయకులు, ఉద్యోగులు కలిసి జెఎసి ఏర్పాటు దిశగా ముందడుగు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 13, ప్రజాజ్యోతి:** "గిరిజన హక్కులకై ఒక్కటవుదాం" అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీ సామాజిక సంఘాలు, గిరిజన నేతలు, ఉద్యోగ సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు కలిసి ఒక ఐక్య క్రియాశీల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ఏర్పాటుకు కార్యాచరణ మొదలుపెట్టారు. ఆదివారం జిల్లాలోని లక్ష్మిదేవిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ వేదికక విస్తృత స్థాయి సమావేశం జరిగింది . అందులో ప్రధానంగా గిరిజనలందరూ ఒకే మద్దతుతో — ఆర్టికల్ 3 పునరుద్ధరణ, లంబాడీ హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ శాతం, తదుపరి ఉద్యమ కార్యాచరణ వంటి కీలక అంశాలపై చర్చించారు. సమావేశానికి జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో లంబాడీ సంఘ ప్రతినిధులు, రాజకీయ నాయకులు (కేవలం గిరిజనులు), ఉద్యోగులు, యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఐక్యతే ఆయుధం – ఉద్యమమే మార్గం అన్న ధోరణిలో ఈ సమావేశం ముందుకు సాగింది. ఇందులో పాల్గొన్న నేతలు "విభజన అనంతరం మారిన పరిపాలనా భూ నిర్మాణం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కింద గిరిజనుల గుర్తింపు విషయంలో స్పష్టత లేని విధానం వల్ల లంబాడీలకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. దీన్ని సరిదిద్దేందుకు సమిష్టిగా పోరాటమే మార్గం," అని స్పష్టం చేశారు. ఈ నేపధ్యం లో పలు డిమాండ్లతో కూడిన అంశాలను రుపొందిచారు. అందులో ప్రధానంగా.. రాష్ట్ర స్థాయిలో గిరిజన లంబాడీల ప్రత్యేక గుర్తింపు కోసం ఆర్టికల్ 3 పునరుద్ధరణ, జన గణన ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో లంబాడీలకు సరైన రిజర్వేషన్ వాటా, ప్రభుత్వ విధానాల్లో చేర్చాల్సిన మార్పులు, సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడం లాంటి వాటిపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు . అలాగే గత ప్రభుత్వం గిరి జనులకు మంత్రి వర్గం లో సముచిత స్థానం కల్పించిందని, ఈ ప్రభుత్వం కూడా లంబాడి ఎమ్మెల్యే కు మంత్రి పదవి కల్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై త్వరలో జిల్లా స్థాయిలో బహిరంగ సభ, తర్వాత రాష్ట్ర స్థాయి మహాసభ నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెఎసి రూపకల్పనకు కావలసిన నిబంధనలు, కమిటీ ఏర్పాటుకు సరైన ప్రతినిధుల ఎంపిక, ఆర్థిక, మానవ వనరుల సమీకరణపై సలహాలు సేకరించారు. రాబోయే వారాల్లో తుది జెఎసి నిర్మాణం, సమాఖ్య గుర్తింపు, కార్యాచరణ ప్రణాళికను అధికారికంగా ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "మా పోరాటం గిరిజన స్వాభిమానం కోసం. ఇది రాజకీయ ఉద్యమం కాదు – హక్కుల ఉద్యమం" అని నేతలు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా లంబాడీ గిరిజనుల శబ్దం గట్టిగా వినిపించబోతోందని, త్వరలో రాష్ట్ర స్థాయిలో పెద్ద బహిరంగ సభ ద్వారా తమ డిమాండ్లను ప్రభుత్వాల ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో ఉన్నామని సంఘ నాయకులు పేర్కొన్నారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

**టేకులపల్లి,జూలై13,ప్రజాజ్యోతి:** మహిళ అదృశ్యమైన సంఘటన టేకులపల్లి మండలంలోని రామచంద్రరావు పేటలో జరిగింది. బోడు ఎస్సై పి శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..ఈసం మేఘన (25) కు మే నెలలో గ్రామం పెద్ద మనుషులు, తల్లిదండ్రుల సమక్షంలో పెళ్లి జరిపించి అత్త గారింటికి పంపించారు. అయితే ఆషాడానికి తల్లి గారి ఇంటికి వచ్చిన ఈసం మేఘన శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. తెలిసిన వారు, బంధువుల వారి ఇళ్ల దగ్గర వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం బోడు పోలీస్ స్టేషన్లో తల్లి ఈసం రాధ ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు.

## తాత్కలిక రోడ్డు మరమ్మత్తు పనులు



**ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:** మండలంలోని మాణిక్యారం, బోయితండా గ్రామ పంచాయితి రైతులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు ఆదివారం పంట చెలకు వెళ్ళే రోడ్డు శాశ్వత మరమ్మత్తు పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తున్నప్పటికి వర్షాకాలం సీజన్ ప్రారంభం అవ్వడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం తాత్కాలిక రోడ్డు మరమ్మత్తుల కోసం మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ యంపిపి మండల రాము లు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడిగ సంతోష్, బానోత్ భాను ఛందర్, బానోత్ రవి, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభకు సమరశంకం

- **లక్ష్మీదేవి పల్లి లో నాయకత్వం మార్పులకు రంగం సిద్ధం.**






**లక్ష్మీదేవిపల్లి, జులై 13, ప్రజాజ్యోతి :** సీపీఐ లక్ష్మీదేవిపల్లి మండల గ్రామ శాఖల మహాసభ ఈ నెల 17వ తేదీన హమాలీ కాలనీ లోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలి. రాబోయే కాలానికి పార్టీ ఎజెండాను చర్చించి నిర్ణయించాల్సిన సమయం ఇది. కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడమూ జరిగే ముఖ్యాంశం" అని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీను, మాజీ ఎంపీటీసీ ధార శ్రీను, సీపీఐ సీనియర్ నాయకులు కంటెం శ్రీనివాసరావు, కోడి లింగయ్య, సత్యనారాయణ, ఎర్రయ్య, రామారావు, తేలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సభ విజయ వంతానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.